మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

17వ వసంతంలోకి

గురువారం 29 ఫిబ్రవరి 2024 పేజీలు 8


# పౌల్ట్రీరంగం విల విల







- రాష్ట్రవ్యాప్తంగా కోట్లల్లో బకాయిలు
- కమీషనర్లు మారినా తప్పని తిప్పలు
- 7 నెలలుగా ఎదురుచూపు
- కేంద్రం వాటాతోనే సరిపుచ్చుతున్న అధికారులు
- రాష్ట్రవాటాపై ఆర్థిక అంక్షలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర వాటానిధులతో అమలు జరుగుతున్న ఆరోగ్య లక్ష్మీ పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు సరఫరా చేస్తున్న ఏజెన్సిలకు ప్రభుత్వం భారీగానే బకాయి బడింది. గత 7 నెలల నుండి బిల్లులు రాకపోయేసరికి కోట్లల్లో బకాయిలు పేర్కపోయి ఈ ప్రభావం పౌల్ట్రి రంగంపై చూపుతుంది. ఫలితంగా రైతులు విలవిలలా డుతున్నారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయా ఏజెన్సిలు గుడ్లు సరఫర చేస్తూన్నాయి. అంగన్‌వాడీ సెంటర్లలలో చిన్నారులకు, గర్భిణీలకు మంచి పౌష్టిక ఆహారం అందించాలన్నది ఈ పథకం లక్ష్యం. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు వాటా నిధులను వెచ్చిస్తున్నాయి. అయితే నెలల తరబడి బిల్లులు బకాయి పడడంతో రైతులు ఏజెన్సి నిర్వాహకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు. కేంద్రం నుండి వచ్చే వాటా నిధులతోనే ఇక్కడి అధికారులు సరిపుచ్చుతున్నారు అనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. బకాయి నిధుల విడుదల కోసం ఏజెన్సి నిర్వాహకులు రాష్ట్ర శిశుసంక్షేమా శాఖ కమీషనర్ ప్రధాన కార్యాలయం చూట్టు చక్రర్లు కొడుతున్నారు. ఇప్పటి వరకు 7 నెలల కాలంలో ఐదు మంది ఐఏయస్ అధికారులు మారినా పౌల్ట్రి రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఈ శాఖకు రాష్ట్ర కమీషనర్లుగా పనిచేసిన ఐఏయస్ అధికారులైన కె. దివ్య, భారతీ హెూలికేలి, శృతిఓజ, క్రిష్టిన జడ్‌చోంగ్తూ, వాకాటి కరుణలు మారినా వీరికి మాత్రం బకాయిలు రాకపోవడం గమనించదగ్గ విషయం. ఇదిలా ఉండగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 4322 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 1185, నాగర్‌కర్నూల్ జిల్లాలో 1131, నారాయణపేట జిల్లాలో 704, గద్వాల జిల్లాలో 713, వనపర్తి జిల్లాలో 589 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా పలు ఏజెన్సీలు ఈ కేంద్రాలకు కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయి నిధులను వెంటనే విడుదల చేసి తమను ఆదుకోవాలని పౌల్ట్రి రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బాధిత మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కౌన్సిలింగ్ ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**నారాయణపేట మేజర్‌న్యూస్:** సఖీ కేంద్రాన్ని ఆశ్రయించే బాధిత మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట సమీపంలో గల సఖీ కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రంలో తాత్కాలిక ఆశ్రయంతో బాధిత మహిళలు పొందిన వసతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం సఖీ కేంద్రంలో ఫిబ్రవరి 2024లో నమోదైన గృహహింస, పోక్సో, బాల్యవివాహాలు, లవ్‌ఎలాప్‌మెంట్, చీటింగ్, అత్యాచారానికి సంబంధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల రోజుల్లో 15 గృహహింస కేసులు, 2 పోక్సో, 3 బాల్య వివాహాల కేసులు, మరో 2 లవ్ ఎలాప్ మెంట్, ఒక చీటింగ్, ఒక అత్యాచారం కేసుల వివరాల రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత మహిళలు ఇక్కడ ఆశ్రయం పొంది వెళ్లిన తర్వాత వారి స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సఖీ కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఏ కుటుంబంలోనైనా భర్త కానీ,ఆడ పడచులు, అత్తామామలు మహిళలను కొట్టడం, హింస పెట్టడం అమానుషమని, అలాంటి మహిళలకు అండగా నిలబడి వారికి న్యాయం చేయడంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు దారి చూపాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇలాంటి ఒక సంఘటనకు సంబంధించి భర్త పట్టించుకోకుండా నిరాశ్రయురాలైన కోస్గికి చెందిన ఓ మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి ఉమెన్ ఎంపవర్మెంట్ హబ్ అధికారుల ద్వారా బ్యాంకు రుణం ఇప్పించి ఆమె సొంతంగా వ్యాపారం చేసుకునేలా కృషి చేసిన సఖి కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ నవ్య భారతిని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. ఎక్కడైనా మహిళలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా బలపడితే ఇంటా, బయటా ఆమెకు ఎంతో గౌరవం ఉంటుందని తెలిపారు. సఖీ కేంద్రం నిర్వహణలో ఏవైనా సమస్యలుంటే చెప్పాలని కలెక్టర్ అడగగా, సెంట్రల్ అడ్మిన్ క్రాంతి రేఖ మాట్లాడుతూ కేంద్రానికి వచ్చిన బాధిత మహిళలకు లీగల్ ఎయిడ్‌ను ప్రొవైడ్ చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై తాను తొందరలోనే తగిన ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ రమాదేవి, కేసు వర్కర్లు చంద్రకళ, లక్ష్మి పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది

### - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి స్థానానికి ఉప ఎన్నిక మార్చి 28న నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈ.సి.ఐ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసినందున తక్షణం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు.బుధవారం మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ ఊప ఎన్నిక సంబందించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ పాటించాలని కోరారు. ఉప ఎన్నిక షెడ్యుల్ ,నామినేషన్ ఫారం గురించి జిల్లా కలెక్టర్ రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించారు. ఉప ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 4వ తేదిన ఎన్నికల సంఘం విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదలతో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి పరిధిలోని మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఎన్నికల కోడ్ తక్షణం అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 4 వ తేదిన నోటిఫికేషన్ జారీ, నామినేషన్ లకు తుది గడువు మార్చి 11,

మిగతా 2లో

## పదిలో మంచి ఉత్తీర్ణత సాధించాలి

### - ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి %+వీ=% సౌజన్యంతో నియోజకవర్గ పరిధి లోని కొత్తకోట, మదనపురం మండలాలకు సంబంధించిన 10 తరగతి విద్యార్థులకు లిఇంపాక్ట్ సంస్థకు చెందిన ఇంటర్నేషనల్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు తదితర మోటివేటర్స్ తో నిర్వహించిన మోటివేషనల్ క్లాసెస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే. జి. మధుసూధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలని, పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు, పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని పేర్కొన్నారు, విద్యార్థులు పరీక్షల సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ఒత్తిడి గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మండల నాయకులు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సదుపాయం కల్పించాలి

### - తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంఏ.ఖాదర్ పాష



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టపై నిర్మించి పేదవారికి ఇచ్చిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లలో నివసించే వారికి త్రాగడానికి మంచి నీటి సౌకర్యం కల్పించాలని తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంఏ. ఖాదర్ పాష డిమాండ్ చేశారు. వనపర్తి పీర్లగుట్టపై నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ వాసులకు మంచి నీరు అందించే బోరు మోటర్లు చెడిపోయి గత 15 రోజుల నుంచి నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు మాత్రం అప్పుడప్పుడు ట్రాక్టర్లతో నీళ్లు అందిస్తున్న అది కూడా ప్రమాదకరమైన పీర్లగుట్ట దారిలో వెళ్లలేక అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి పరిస్థితులు వస్తున్నాయని, వీటన్నింటికీ అధికారులు శాశ్వత పరిష్కారం అందించి కాలనీవాసుల నీటి కష్టాలను తీర్చాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## జిల్లా కేంద్రంలో క్షుద్ర పూజల కలకలం



**నాగర్‌కర్నూలు,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లో క్షుద్ర పూజల కలకలంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు వివరాలోకెలతై ఈనెల26న జిల్లాకేంద్రంలో రాత్రి 11గంటల సమయంలో లింగాలకు చెందిన ఇనాయత్తో పాటు జిల్లా కేంద్రానికి చెందిన మోయిన్లు బస్టాండ్ వద్ద ఉన్న పూలదుకాణంతో పాటు ఓ ఫర్నిచర్ దుకాణం వద్ద క్షుద్రపూజలు నిర్వహించి కుంకుమ, పసుపు, కోడి కాళ్ళతో పాటు, ఇతర క్షుద్ర వస్తువులను వదిలి వెళ్లినట్లు డి.ఎస్.పి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నిర్వహించినవిలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ క్షుద్ర పూజలు పూల దుకాణం వద్ద నిర్వహించడంతో మంగళవారం ఉదయం గుర్తించిన పూలదుకాణా యజమాని సిసి కెమరాలను పరిశీలించి పోలిసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి లింగాలకు చెందిన ఇనాయత్, జిల్లాకేంద్రానికి చెందిన మోయిన్లు క్షుద్రపూజలకు పాల్పడ్డారని గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారించమని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఖాజాఖాన్ క్షుద్రపూజలు చేయమని కోరడంతోనే తాము చేసామని తెలిపారు. ఇనాయత్, మోయిన్లను రిమాండ్కు తరలించామని, కౌన్సిలర్ ఖాజాఖాన్ పరారీలో ఉన్నట్లు డిఎస్పీ తెలిపారు. సమావేశంలో సిఐ కనకయ్య, ఎస్సైగోవర్ధన్ ఉన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

మార్చి 12న నామినేషన్‌ల పరిశీలన, నామినేషన్ ల ఉపసంహరణకు మార్చి 14 తుది గడువు, మార్చి 28 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు,మైక్ అనుమతులు, వాహన అనుమతులు సంబంధిత జిల్లా కలెక్టర్ ల నుండి పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఎం.డి. ఇద్రిస్, బి.జె.పి. నుండి రాజేందర్ రెడ్డి,కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ అఖిల ప్రసన్న,ఎన్నికల డి.టి.జాఫర్ తదితర్నులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సయ్యద్ రహమాన్ ఉర్సు ఉత్సవాలు

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** గురువారం నుంచి అప్పంపల్లి గ్రామంలోని హాజరత్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని ఉర్సు ఉత్సవాల కార్యదర్శి జి.శంకర్ తెలిపారు.గురువారం అప్పంపల్లి గ్రామంలోని కార్యదర్శి ఇంటి నుంచి గంధం ఊరేగింపుగా దర్గా షరీఫ్ కు సమర్పించుట.మార్చి 1న దీపాలంకరణ, ఆధ్యాత్మిక దివ్య ఖవాలి, భక్తి భజనలు నిర్వహించుట.2 న ఖురాన్ పఠనం, ప్రసాదముల పంచుట, దివ్య జ్ఞాన ఖవాలి గానం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా తాండూర్ నుంచి సయ్యద్ నిజాముద్దీన్ హరూని, సయ్యద్ అబ్దుల్ సాబెర్ పాషా, సుకు మార్ గౌడ్, (దుప్పల్లిఉర్సు)లు హాజరవుతారని ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు కరుణాకర్ గౌడ్, రవికుమార్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ తెలిపారు.

## సర్వే నెంబర్ 1లో బోర్ వేసిన వారిపై చర్యలు చేసుకోండి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 1 గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోర్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది. గతంలో కూడా జిల్లా అధికారులు పరిశీలించడం జరిగిందని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా బోర్ వేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల యువకమండలి అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సేవాగుణ సంపన్నుడు అభిమన్యు రెడ్డి

### - బీఆర్ఎస్ నాయకులు ఆవుల మంద వెంకటేష్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ తన సొంత గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న భారత రాష్ట్ర సమితి యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి సేవాగుణ సంపన్యుడు అని భారత రాష్ట్ర సమితి నాయకులు రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి చెందిన ఆవులమంద వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం చొక్కంపేట గ్రామంలో తన నాయనమ్మ చించోడు రేణుకా దేవి జ్ఞాపకార్థంగా కళ్యాణ మండపం, శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానంటూ వారిని అక్కున చేర్చుకుంటున్న అభిమన్యు రెడ్డి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సొంత ఖర్చులతో కళ్యాణ మండపం, ఆలయ ఏర్పాటుతోపాటు గ్రామంలో పలుచోట్ల సిసి రోడ్లు, తాగునీటి ప్లాంటను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 2 వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, 5వందల కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించిన సందర్భంగా బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు, ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేయడం ఎంతో సంతోషించాల్సిన విషయమన్నారు, ప్రజా పాలనలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఆనంద్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శేఖర్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీకాంత్ , ప్రవీణ్ ,బాలు నాయక్, సంతు యాదవ్, సైదులు యాదవ్, అబ్దుల్ సమీ, పడ కంటి వెంకటేష్ ఉన్నారు.

## రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్స్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ




**ఉట్కూర్ :** మండలం కేంద్రంలోని నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చిన్నపొర్ల గ్రామంలో జరిగిన రైతు న్యాయ విజ్ఞాన సదస్సు లో ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ రైతులు సమగ్ర వ్యవసాయం పై దృష్టి పెట్టాలని ఆయన కోరారు అదేవిధంగా చిన్న, సన్న కారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్ల చేపలు పట్టుపురుగులు వగైరా పెంపకం చేపడితే కచ్చితంగా ఆదాయం పొందడమే కాక భూసారని కూడా కాపాడుకో అని తెలిపారు. ఈ సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలుచుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. రైతులకు నిరంతర ఉపాధి శిరమైన ఆదాయం కూడా దొరుకుతుందని అన్నారు అదేవిధంగా మూడు ఎకరాలు ఉన్న రైతులు సమగ్రంగా వ్యవసాయం ఎలా చేయాలో కూడా ఆయన ఈ సందర్భంగా సూచించారు. రైతులు విత్తనాల చట్టం ద్వారా మరియు పురుగు మందుల చట్టం ద్వారా వారికి నష్టం జరిగితే సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చు అని తెలిపారు అందుకు వీలుగా జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని ఆయన తెలిపారు. అందుకుగాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పేదలకు ఉచిత న్యాయాన్ని అందించేటువంటి కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ స్యూటర్ సురేష్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని అదేవిధంగా నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. సీనియర్ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతుంది.అదే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైనటువంటి అనగా విశ్వకర్మ యోజన కిసాన్ సమ్మన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజన,అలాంటి పథకాలు ఉన్నాయని రైతులు వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాది ఆనంద్, అగ్రికల్చర్ ఈవో, అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ కల్పన, చరణ్, గ్రామ సెక్రెటరీ లోకేష్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## కేఎల్ఐ పనులు పూర్తిచేసి రైతాంగానికి సాగు నీరు అందించాలి

### - రైతు జేపీసీ అధ్యక్షులు బండేలా రామచంద్రారెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేఎల్ఐ పనులు పూర్తిచేసి రైతాంగానికి సాగు నీరు అందించాలని రైతు జేపీసీ అధ్యక్షులు బండేలా రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ పనులు పూర్తికాక సకాలంలో సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. నేటికీ భూ సేకరణ పూర్తి కాలేదని, పూర్తయిన వాటికి పరిహారం అందక నిర్వాసితులు ఇబ్బందులు పడుతున్నారని రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. డి 82 కాల్వ పనులను పూర్తి అయితే ఈ ప్రాంత రైతాంగానికి ఇబ్బందులు తీరుతాయన్నారు. అదేవిధంగా పిల్ల కాలువలు పూర్తి చేయకుండానే పూర్తి చేసినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించడం సరైంది కాదన్నారు. కాలువల వెంట నీరు వృధా పోకుండా లైనింగ్ పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని స్పష్టం చేశారు. ప్రధానంగా గుడిపల్లి గట్టునుండి నాగిళ్ల వరకు 160 కిలోమీటర్ల కాలువ కు సంబంధించిన డిపిఆర్ మార్చి కిలోమీటర్లు కుదించి జంగారెడ్డిపల్లి వరకు మాత్రమే పనులు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. దీంతో రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతవాసి రేవంత్ రెడ్డి సీఎం కావడం తో పెండింగ్ పనులు పూర్తి అయ్యే అవకాశం ఉన్నదని రామచంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి పెండింగ్ పనులపై చర్చించి పూర్తిచేసేలా దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, రైతు సంఘం నాయకులు కృష్ణ గౌడ్, నరసింహారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం







**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సైన్స్ ప్రేరణ అందులో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు అనేక రకాల ప్రయోగాలను సైన్స్ ఎగ్జిబిషన్ను రూపొందించి ప్రదర్శనకు ఉంచారు. ధరూర్ లోని వివిధ పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు చిన్నారుల ఏర్పాటు చేసిన కళాకండాలు, సైన్స్ ఆవిష్కరణలు, ఆకట్టుకున్నాయి. స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెర్ చిన్నారుల ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయని గ్రామస్తులు తెలిపారు చిన్నారులు తమ ఆవిష్కరణల గురించి చక్కగా వివరించారని తెలిపారు. ప్రతి విద్యార్థి తన అభిరుచులకు తగ్గట్టుగా వయసుకు మించిన ఆలోచన శక్తితో ఎంతో అద్భుతంగా కళాకృతులను,ఏర్పాటు చేయడం భాగుందని సైన్స్ ఫెర్ లాంటి కార్యమాలు చిన్నారుల సృజన శక్తికి పదును పెడుతుందని ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులను భవిష్యత్తులో తమ లక్ష్యలను నిర్ధారించుకునేందుకు చాలా ఉపయోగ పడతాయని తెలిపారు.ధరూర్ గ్రామములోని మూడు పాఠశాలలు పాల్గొన్నారు పిఎస్ మరియు ప్రైవేట్ పాఠశాలలు శ్రీలక్ష్మి యూపీఎస్ మరియు ఇండో ఇంగ్లీష్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు విజ్ఞాన ప్రదర్శనను సందర్శించడము జరిగింది.సందర్భంగా క్విజ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులందరూ పాఠశాల సిబ్బంది గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవ పురోగతి కీ సైన్స్ మూలం



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియం లో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజుల జాతీయ సదస్సు కెమిస్ట్రీ ఫర్ ఏ సస్టైన్బుల్ ఫ్యూచర్ అనే అంశం పై సదస్సు నిర్వహించారు. సదస్సు కు ముఖ్య అతిథిగా పీ యూ ఇంచార్జ్ రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి హాజరై, మానవ జీవితం లో సైన్స్ పాత్ర అద్భుతం అని, ప్రకృతి నీ మనం గౌరవిస్తే, ప్రకృతి మనలను గౌరవిస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను చెత్త కుండీలో వెయ్యాలని, ఆరోజుల్లో అదునూతమైన పరికరాలు లేకపోయినా రామన్ తన ఆలోచనలకూ ప్రయోగ రూపం లో జవాబు లభిస్తుందని నమ్మకంతో అడుగులు వేశారాని, ఫిజిక్స్‌లో నోబెల్ పొందిన తొలి ఆశియవాసి అని సీవీ రామన్ గారిని ఆదర్శం గా తీసుకొని విద్యార్థులు శాస్త్రవేతలు గా ఎదగాలని,మానవ సుస్థిర అభివృద్ధిలో కెమిస్ట్రీ పాత్ర ముఖ్యమైనదని, సైన్స్ లో జరిగే నూతన ఆవిష్కరణ లను గమనించాలని, ప్రకృతి నీ అర్థం చేసుకోవడమే సైన్స్ అని, అన్నారు.కన్వీనర్ డా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగానికి ఎచ్ ఓ డిలుగా పనిచేసిన వారి సేవలను కొనియాడితూ డా నూర్‌జహాన్‌ను, డాకిషోర్‌ను, డా చంద్రకిరణ్‌ను, ప్రొమూర్తిని రామ్మోహన్‌లను సన్మానించారు. దాదాపు 100 పైగా అబ్స్ట్రాక్స్ వచ్చాయని, 200 మెంబెర్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, బెస్ట్ పోస్టర్ ప్రెసెంటేషన్ గా శుభ ఐ ఐ టి హైదరాబాద్, రెండవ బెస్ట్ పోస్టర్ జె. ప్రశాంత్ సి ఎస్ ఐ ఆర్ ఐ ఐ సిటీ, మూడవ ప్రైజ్ జె. జగదీష్, ఓయూ, కనసొలేషన్ ప్రైజ్ రవీందర్ రెడ్డి, కమల్లీ కు అప్రెసియేషన్ సర్టిఫికెట్స్ తో పాటు నగదు ప్రైజ్ ను ఇచ్చారు. కార్యక్రమం లో చైర్మన్ డా చంద్ర కిరణ్, ఈసీ మెంబెర్ డా నూర్ జహాన్, ప్రొ శివ కుమార్ డా కిషోర్ , ప్రొ ఎన్ వై ఎస్ మూర్తి , ప్రిన్సిపాల్ డా బషీర్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య కో కన్వీనర్స్ కె.రామ్మోహన్, ఎస్. అయేషా హష్మీ,డా ఎస్. రవి కుమార్, బి. సిద్ద రామ గౌడ్, డా రూపావాణి, డా. పి. రామరాజు, బేబీ లత, డా దీప్తి రెడ్డి, స్కాలర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ సత్యం, రఘు, శంకర్, అనిత, గాయత్రి, నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మంగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి అని ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు.మొదటి సంవత్సరం విద్యార్థులు 367మందికి 348 హాజరు కాగా 19 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు అని అన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**లింగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం విద్యార్థినీలు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిటిడిఓగా అనూష, ఏటిడిఓగా నర్మదా, ప్రధానోపాధ్యారాలుగా నీరజ, పీఈటీలుగా అనూష, మాధవి లతోపాటు 54 మంది చాత్రోపాధ్యాయునీలుగా వ్యవహరించారు. తరగతి గదుల యందు ఛాత్రోపాధ్యాయినీలు బోధనోపకరణముల సహకారంతో పాఠ్యాంశాలను బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థినీలు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థునీలకు బహుమతులు అందజేశారు. బాలికల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాసమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## పాలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో సైన్స్ డే




**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** పొలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొలైట్ మాడల్ స్కూల్ చిన్నారులు తాము చేసిన ప్రయోగాలను తిలకించుటకు కౌకుంట్ల గ్రామ, మండల మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు మరియు నాయకులు కిషన్ రావు, తుమ్మల శేఖర్ రెడ్డి, పోలైట్ మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ కథలయ్య యాదవ్, ఉపాధ్యాయబృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓటర్ నమోదు పై అవగాహన సదస్సు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు డిఆర్డిఏ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ పీజీ కళాశాల, వికాస్ కళాశాలలో విద్యార్థులకు ఓటర్ నమోదు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి విద్యార్థులకు ఓటర్ నమోదు, ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, ఎన్ వి ఎస్ పి పోర్టల్ ద్వారా ఓటు నమోదు గురించి తెలుసుకోవడమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ నమోదు వివరాల కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం, బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఫార మ్-6 పత్రాలు అందించి ఓటు నమోదు చేయించు కుందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ శర్మ డిపిఎంలు అరుణా దేవి, శ్రీనివాసులు సిబ్బంది. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిది లోని నెట్టెంపాడు గ్రామంలో యువరైతు లొడ్డ తిప్పన్న (30) అనే వ్యక్తి తమ వ్యవసాయ పొలంలోని బోరు మోటర్ దగ్గర కేబుల్ వైరు అర్త్ కావడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# క్రీడలలో పాల్గొనడం మంచి ఆరోగ్యం

### - కళాశాలలో క్రీడోత్సవం నిర్వహణ




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో బుధవారం ఎన్టీఆర్ జిడిసి ఉమెన్ కప్ 2023-24 పేరుతో ప్రారంభించిన రెండవ రోజు క్యారం బోర్డు పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ ,కొన్ని ఆటలలో అసాధారణ ప్రతిభ మరియు నైపుణ్యం కనబరుస్తున్నా విద్యార్థులు యూనివర్సిటీ లేదా పోటీ పరీక్షల్లో కూడా మెరిట్ లిస్టులో ఉన్నత స్థానంలో ఉంటాడని శారీరక శ్రమ అనేది యువత మరియు పెద్దలందరికీ అత్యంత ముఖ్యమైనది ఆటలు మరియు క్రీడలలో పాల్గొనడం మంచి ఆరోగ్యం ఫిట్నెస్కు నిదర్శనంగా ఉంటూ వివిధ రకాల వ్యాధుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జియాదగిరి కళాశాలకు ఆకస్మిక తనిఖీలో భాగంగా వివిధ రికార్డులను పరిశీలించారు. కళాశాలలో ఎన్టీఆర్ జిడిసి ఉమెన్ కప్పు పేరుతో జరుగుతున్న క్రీడల సందర్భంగా విద్యార్థులతో క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ, మన శరీరాన్ని ఫిట్నెస్థితిలో ఉంచకపోతే కొంతకాలం తర్వాత మెదడు కూడా సహకరించడానికి నిరాకరిస్తుంది వాస్తవానికి చదువులో నైపుణ్యం మరియు పరీక్షలలో విజయాలు సాధించడానికి శారీరత్వం అవసరం అనారోగ్య శరీరాలు అదునైన మెదడులను తయారు చేయవు ఏదో ఒక రూపంలో వ్యాయామం అవసరం మరియు క్రీడలు అనేటటువంటివి ఫిట్నెస్ ని నిర్ధారించడానికి సులభమైన పద్ధతిని అందిస్తాయి. అలాగే విద్యార్థుల్లో క్రమశిక్షణ సహకార కృషి టీం స్పిరిట్ క్రీడా స్ఫూర్తి వంటివి ఇతరుల సహకారంతో ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడం మంచి విజేతలుగా మాత్రమే కాకుండా మంచి పరాజితులుగా కూడా మారడానికి కలిసి పనిచేయడం, నేర్చుకోవడం అనే కీలక గుణాన్ని పెంపొందించడం కూడా విద్యార్థులు నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై కె. ఉమ్మడి జిల్లా సమన్వయకర్త కోటా నాయక్ పాల్గొన్నారు.

# నిడుగుర్తి పాఠశాలలో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన





**ఉట్కూర్, మేజర్‌న్యూస్:** మండలంలోని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రాథమికోన్నత పాఠశాల నిడుగుర్తిలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని చేతుల మీదుగా పూజ కార్యక్రమం, రిబెన్ కట్టింగ్ తో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సుమారు 48 వివిధ ప్రాజెక్ట్స్ నీ పరిశీలించి, దానికి సంబంధించిన విషయాలను అడిగి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది మానవుడిని ఆధునిక మానవుడి స్థాయికి తీసుకెళ్లింది సైన్స్ అటువంటి సైన్స్ పైన విద్యార్థులకు బాల్య దశ నుండే ఆసక్తి పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన నిడుగుర్తి పాఠశాల బృందానికి ప్రత్యేక అభినందనలు అని అన్నారు. చంద్రయాన్ రాకెట్ నమూనా, క్రేన్ పనితీరు విధానం, అగ్నిపర్వతం విస్పోటనం, గ్రహాల కదలిక తీరు మొదలగునవి ఎంతో చక్కగా చేశారు అని అన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవాలనే జిజ్ఞాస, ప్రకృతిని ప్రశ్నించే ధృకోణంలో చూసే అలవాటు పాఠశాల స్థాయిలోనే అభివృద్ధి చేయాలని అందుకు గాను ఉపాధ్యాయులు విద్యార్థులలో ఆ అవకాశం కల్పించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ ఘని, మండల విద్యాధికారి వెంకటయ్య,ఏ,యం, ఓ, విద్యా సాగర్, సెక్టరియల్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, డి, ఆర్, పి,శ్రీకాంత్, చంద్ర శేఖర్ రెడ్డి,సి, ఆర్, పి,భీమన్న, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ సునీత వెంకటప్ప సుజాత సలాం లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## లాబార్తి అభియాన్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం నిర్వహించి, కన్వీనర్ గొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో భాగంగా జనతా పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కార్యకర్తలకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. అదేవిధంగా గరీబ్ కళ్యాణ్ అన్న యువజన పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, జెల్ జీవన్ మిషన్ పథకం, ప్రధానమంత్రి స్వానిధి యోజన కింద 53 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణ సాయం, రైతులకు మరియు మహిళలకు జన్ దన్ ఖాతా తెరవడం, కిషన్ సామాన్ నిధి కింద రైతుకు వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం మొదలగు అంశాలపై కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ యొక్క అభివృద్ధి పనులను ప్రతి గ్రామంలో భూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి లబ్ధిదారిని ఇంటికి వెళ్లి వారికి వివరించవలసిందిగా అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్ కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రవీందర్ రెడ్డి ,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, శ్రీను అశోక్ రెడ్డి వడ్ల బాలరాజ్ చారి కురువ యాదయ్య కొండన్న శ్రీనివాస్ గౌడ్ సరోజినీ రెడ్డి బట్టుపల్లి శ్రీనివాసరెడ్డి జంపి దేవా రెడ్డి మరియు వివిధ అధ్యక్షులు మండల స్థాయి నాయకులు.

# సజావుగా సాగిన ఐజ ఎంపీపీ ఎంపిక





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం లో గల ఐజ మండల ఎంపీపీ ఉత్తనూర్ తిరుమల్ రెడ్డి తమ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన రాజీనామా అనంతరం ఇంచార్జీ ఎంపిపి గా ఎక్లాసుపూరం ఎంపీటీసీ నాగేశ్వర రెడి.కొనసాగుతూ వచ్చారు. అయితే ఎన్నికల నియమ వాళి ప్రకారం ఎవరైన ప్రజా ప్రతినిధి మరణించిన ఏ కారణం చేతనైన తమ పదవికి రాజీనామా చేస్తే తిరిగి ఆరునెలల లోపు అట్టి ఎన్నిక పక్రీయ పూర్తి చేయాల్సివుంది. అందులో భాగంగానే బుధవారం ఐజ ఎంపిడిఓ ఆఫీస్ లో నిర్వహించిన ఎన్నిక లో బి ఆర్ఎస్ పార్టికి సంబందించిన ఉప్పల ఎంపిటిసి ప్రహ్లాద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల లో 14మంది బి ఆర్ఎస్ ఎంపిటిసి ల తో పాటు ఒక కాంగ్రెస్ ఎంపిటిసి ప్రహ్లాద రెడ్డి కి అనుకూలంగా చేతులు ఎత్తి తమ మద్దతు తెలిపారు. దీనితో ఎన్నికల అధికారి ప్రసాద్ రావు ఎంపీపీ గా ప్రహ్లాద రెడ్డి నీ అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఎంపీపీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చల్లా వెంక ట్రామి రెడ్డి ఎమ్మెల్యే విజయుడు తో పాటు స్ధానిక ప్రజా ప్రతినిధి లు అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్ పరీక్షలు

### - ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ భాష పేపర్-1 పరీక్ష జరగగా 6854మంది పరీక్షకు హాజరు కాగా,434 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటరమణ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 32 ఇంటర్ పరీక్షా కేంద్రాలలో జనరల్, వొకేషనల్ కలిపి 7291 మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, 6854 మంది విద్యార్థులు హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, 437 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ అభ్యర్థులు 5748 మందికి గాను 5436 మంది హాజరు కాగా, 312 మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1543 మందికి గాను 1418 మంది హాజరు కాగా 125 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి, ప్రభుత్వ బాలికల మరియు బాలుర, శ్రీనివాస పద్మావతి కళాశాలలో కొనసాగుతున్న నాలుగు పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు కూడా జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తంగా ఈ రోజు 94శాతం హాజరయ్యారని తెలిపారు. గురువారం ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు తెలుగు మొదటి పేపర్ పరీక్ష ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.

## కౌకుంట్ల గ్రామ శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్ర



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామ శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రకు బయలుదేరారు. శివ స్వాములు స్థానిక శివాలయంలో శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి గ్రామదేవతలకు కాయా కర్పూరం అర్పించి మొక్కులు తీర్చుకొని ఇడుముడి దారణ నిర్వహించారు. ఇడిముడి దారణ పూజా కార్యక్రమం గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం పూర వీధులగుండా భజన సంకీర్తనలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు మరియు గ్రామ ప్రజలు నాయకులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్టు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అల్లపాడు గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో ఉచితకంటివైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నసింహారెడ్డి మరియు వారి అన్నగారైనటువంటి భీమ్ రెడ్డి వైద్య శిబిరంను ప్రారంభించివారు మాట్లాడుతూ మా ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించినారు. అలాగే ముందు ముందు కూడా మా సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు పేద ప్రజలకోసం చేపడతామని తెలియజేసినారు శ్రీ నేత్రాలయం కంటి ఆసుపత్రి డాక్టర్ దివ్య, డాక్టర్ అంజలి కార్యక్రమంలో పాల్గొని పేదలకు వైద్య సేవలు అందించి అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.మరియు ఆసుపత్రి టెక్నీషియన్ సిబ్బంది వైద్య సేవలు అందించినారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు సీమల రత్నసింహారెడ్డి, సీమల భీమిరెడ్డి, డాక్టర్ దివ్య, డాక్టర్ సీమల అంజలి, శ్రీ నేత్రాలయం ఆసుపత్రి సిబ్బంది,ఆల్లపాడు యువత గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ ఛైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవుతాయని నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ గా ఐజేయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నియమితులైన సందర్భంగా నాగర్‌కర్నూల్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన జర్నలిస్టులు కేకు కట్ చేసి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ సుదీర్ఘ జర్నలిజం అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా నియమితులవ్వడం హర్షించదగిన విషయమన్నారు. క్షేత్ర స్థాయి నుంచి జర్నలిస్టుల సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడన్నారు. శ్రీనివాస్ రెడ్డి హయాంలో ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాకుండా ఉన్న జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఓపీతో సహా పనిచేసే విధంగా హెల్త్ కార్డులు అందజేయాలన్నారు. ఇండ్ల స్థలాలు, ఇండ్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ, హకీమ్ కిషోర్, మొహమ్మద్ దర్వేష్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు కొండ కింది మాధవ రెడ్డి, జిల్లా నాయకులు అవుట వెంకటస్వామి, సుదర్శన్, పి.వెంకటస్వామి, దశరథం, విజేందర్ రెడ్డి, విజయ భాస్కర్, బంగారయ్య, జి.శంకర్, కొండమోని భాస్కర్, సాంబశివుడు, వెంకటేష్, రైతుసంఘం జిల్లా నాయకుడు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**లింగాల ,మేజర్ న్యూస్:** మన దైనందిక జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని, విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని నైపుణ్యాన్ని సాధించాలని లింగాల, అంబటిపల్లి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శేఖర్, తాహెర్ పాషా అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం లింగాల, అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ గురించి విపులంగా తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం పడతాయని అన్నారు. సివి రామన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా విద్యార్థులు జరుపుకుంటమన్నారు. సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మంచి ప్రతిభ చూపాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో సైన్స్ లో రాణించాలని సూచించారు. విద్యార్థులు వివిధ రంగులతో నేలపై వేసిన సైన్స్ కు సంబంధించిన బొమ్మలు ఎంతో ఆకట్టుకున్నాయి. క్విజ్ పోటీలు, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రాధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల జీవితాలలో వెలుగు

### - ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు వరం - కాంగ్రెస్ నాయకులు కొండమోని సత్యం ముదిరాజ్



**లింగాల, మేజర్ న్యూస్:** పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ ను కోరుకొని ప్రజలు తీసుకుని వచ్చిన ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల జీవితాలలో వెలుగు నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ హామీలను పక్కాగా అమలుకు పూనుకోవడం పట్ల కాంగ్రెస్ నాయకులు సత్యం ముదిరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు బడుగు బలహీన వర్గాలకు వరం వంటిదని అన్నారు. పేదలపై ఆర్థిక భారం తగ్గించేలా 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల లోపు వినియోగదారులకు ఉచిత విద్యుత్ పథకాలను అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం పేదల జీవితాలలో శుభ పరిణామం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని బడుగుల జీవితాలను బాగు చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నానని అన్నారు. ఆడబిడ్డల కోసం ఆనాడు దీపం పథకాన్ని తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకుని వచ్చి 4 వందల రూపాయలకే సిలిండర్ వచ్చిందని గుర్తు చేశారు. మధ్యలో వచ్చిన బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలను ఆకాశానంటే విధంగా పెంచి నిరుపేదలకు కన్నీళ్లు తెప్పించిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడానికి పూనుకోని పేదల కళ్లలో ఆనందం నింపారని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 6 గ్యారంటీలో రెండు హామీలను 72 రోజుల్లో మరో రెండు హామీలకు చర్యలు చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి - ప్రిన్సిపల్ డా:విజయకుమార్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఫిజిక్స్ విభాగము ఆధ్వర్యంలో బుధవారం ఒకరోజు వర్క్ షాప్ స్వదేశీ సాంకేతికత మరియు వికసితభారత్ అనే అంశంపై నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, దేశ ప్రగతికి ఆర్థిక అభివృద్ధికి మానవ మనుగడకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానము అత్యంత ప్రముఖమైనదని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తును సాంకేతిక విజ్ఞానంతో, శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో పెంపొందించుకోవాలని కోరారు. డిగ్రీ చదువుతున్నటువంటి విద్యార్థులు డిగ్రీ తర్వాత వారి ఉద్యోగతను సైన్స్ రంగంలో ఆసక్తిని పెంపొందించుకోవడం ద్వారా ఏర్పరచుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జి విజయ్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ అండ్ జియాలజీ డిపార్ట్మెంట్ మహబూబ్నగర్ జిల్లా తెలంగాణ వారు పాల్గొని విద్యార్థినిలు శాస్త్ర సాంకేతిక రంగాన్ని లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళ్లాలని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు.మన దేశం ఇప్పటికే 5జి టెక్నాలజీ ప్రారంభమై 6 జి టెక్నాలజీ వైపు పరిగెడుతున్నది. చంద్రుని దక్షిణ ధృవం పై కి వెళ్లిన చంద్రయాన్ విజయవంతమైనది అలానే కరోనా వ్యాక్సిన్ కనుగొనడంలో మన దేశం ముందడుగు వేసిందన్నారు.దేశ ప్రగతికి విజ్ఞాన శాస్త్ర అభివృద్ధి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంగాధర్ , అమీనా ముంతాజ్ జహాన్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి సురయా జబీన్, భౌతికశాస్త్ర అధ్యాపకులు కేశవర్ధన్ గౌడ్, డాక్టర్ మంజుల, కోఆర్డినేటర్ డాక్టర్ విజయలక్ష్మి, అకాడమీ కోఆర్డినేటర్ లావణ్య, రాజేశ్వరి, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ డే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో అంతర్జాతీయ డే ను మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలోని చిట్యాల అనాధాశ్రమానికి 50 కేజీల బియ్యం పండ్లను అందజేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాజు కుమార్ వెంకటేష్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కిషోర్ ఉపాధ్యక్షులు సుధాకర్ ప్రచార కార్యదర్శి సాయిబాబు కోశాధికారి శీను కమిటీ సభ్యులు రాజు తిరుపతయ్య ఆంజనేయులు నిరంజన్ భాస్కర్ బాలు తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని దన్ సింగ్ తండా లో అనారోగ్యంతో మూడవ కేశ మ్మ మృతి చెందడంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన కేశమ్మ మృతి చెందడంతో ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో ఆ డబ్బులను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు. టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పిరు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య శంకర్ శివ కృష్ణయ్య యాదగిరి శివాలు రాములు తతలున్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వ్యవహరించి పాఠాలు బోధించారు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మున్ననూర్ హెచ్ఎం శ్రీనివాసరావు పాతతాండ హెచ్ఎం చెన్నప్ప పాఠశాల సందర్శించి విద్యార్థులను అభినందించారు పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ నరసింహ జెబునిస్తా బేగం కవిత సూరయ్య నరసింహారావు ఉన్నారు.

## మలిదశ ఉద్యమకారుడు బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమకారులు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో విదేశాల నుండి వచ్చి ప్రత్యేక తెలంగాణ కోసం కల్వకుర్తి నియోజకవర్గంలో ఊరు ఊర తిరిగి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసి తెలంగాణ సాధించిన అత్యంత ముఖ్యులలో బాలాజీ సింగ్ ఒకరన్నారు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నారాయణ రెడ్డి విజయంలో ఎంతో కీలక భూమిక పోషించారు, అలాంటి బాలాజీ సింగ్ కు స్థానిక సంస్థల్లో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కల్వకుర్తి ప్రజానీకం కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకత్వం, రాష్ట్రస్థాయి నాయకత్వం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు, కౌన్సిలర్లు బాలు నాయక్, హుమ్లి హనుమా నాయక్, విజయలక్ష్మి, గోరటి శ్రీనివాసులు,రజియా శానవాజ్,లక్ష్మీ చిన్నరామిరెడ్డి,ఏజాస్, చందన శ్రీధర్ రెడ్డి, నీరటి పద్మ చిన్న, కో ఆప్షన్ సభ్యులు కోట్ల భాగ్యమ్మ, అజ్మత్ సాబెర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో ఎస్బిఐ ఆధ్వర్యంలో సి ఎఫ్ ఎల్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో అమౌంట్ పోకుండా ఏమీ జాగ్రత్తలు తీసుకోవాలి, అదేవిధంగా బ్యాంక్ లో ఇన్సూరెన్స్ లు మరియు బ్యాంక్ ద్వారా వచ్చే పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు, వ్యక్తిగత ఫైనాన్స్ కు సంబంధించిన విషయాల్లో అవగాహన కల్పించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ శ్రీదర్, కౌకుంట్ల గ్రామీణ వికాస్ బ్యాంక్ శ్రీనివాసులు, సిఎఫ్ఎల్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ తిరుపతమ్మ, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ భాస్కర్, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీపీ ప్రహల్లాద రెడ్డికి సన్మానం

### - జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు జే విజయ్ కుమార్




**ధరూర్ మేజర్ న్యూస్:** అయిజ మండల నూతనంగా ఎంపీపీ గా ఎన్నికైన ఉప్పల ప్రహల్లాద రెడ్డి ని సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేసిన గట్టు ఎంపిపి జిల్లా ఎంపీపీ ల సంఘం అధ్యక్షులు జె.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను తిప్పికొడుతూ రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టనున్న వనపర్తి నియోజకవర్గ ముద్దుబిడ్డ డాక్టర్ జి చిన్నారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ,యావత్ మంత్రి వర్గానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శాసనసభ్యులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బిజెపి మాటలు నమ్మొద్దని, జీరో అకౌంట్ అని చెప్పి 15 లక్షలు వేస్తా అని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని నియమిస్తామని, ఒక రూపాయి కూడా ఇవ్వని, ఉద్యోగాలు కల్పించలేని అసమార్థత ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ఆయన ధ్వజమెత్తారు. రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి భర్తీ చేస్తామని చెప్పి దేశ యువతను మోసం చేసిందని, కులం, మతం మత్తులో దింపుతూ యువతను పాడు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పై సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజాభవన్ లో డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున గురువారం హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావ్ పూలే ప్రజా భవన్ కు తరలిరావాలని ఆయన తెలిపారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన విభాగానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి సదస్సు హైదరాబాదులోని మల్లికా గార్డెన్ లో ప్రస్తుత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు జిల్లాకు వంద మంది చొప్పున తరలిరావాలని పిసిసి నుండి ఆదేశించడం జరిగిందని, మార్చి రెండవ తేదీన ఉదయం 10:00 నుండి సా 5:00 జరిగే ఈ సభకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారని , ఖచ్చితంగా ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ నందిమల్ల యాదయ్య, వనపర్తి టౌన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, మైనార్టీ సీనియర్ నాయకులు ఖమర్ మీయా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్దన్ సాగర్, రాగి వేణు, మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ,పెంటన్న, భాస్కర్, రిటైర్మెంట్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు వేణచారి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు జానంపేట నాగరాజు, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు రాగి అక్షయ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు సమద్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాన్ ఎం.డి ఇర్షద్, దారపోగు శివకృష్ణ, ద్వారా పోగు శివ, గద్వాల ఆంజనేయులు, బాలరాజు ,సందీప్, నరసింహ అబ్దుల్లా,ఎన్ ఎస్ యు ఐ వెంకటేష్, ఎంట్ల రవి, పాత కోట రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## చొక్కంపేట గ్రామంలో వైభవంగా శ్రీ లక్ష్మీ సరస్వతి హోమాలు

### - హోమంలో పాల్గొన్న అభిమన్యు రెడ్డి దంపతులు





**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామంలో బుధవారం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ సరస్వతి హోమాలు వైభవంగా కొనసాగాయి. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన చించోడు అభిమన్యు రెడ్డి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు, మహిళలు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామ ముఖ్య కూడలిలోని బొడ్రాయి నుంచి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు భాజభజంత్రీలు పూలవర్షం కురిపిస్తూ వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న చించోడు అభిమన్యు రెడ్డి, చించోడు గిరిధర్ రెడ్డి ఆలయ సమీపంలో చించోడు రేణుకా దేవి స్మారకార్థం నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. చొక్కంపేట గ్రామంతో పాటు ఉమ్మడి దోండ్లపల్లి గ్రామాల నుంచి వచ్చిన పలువురి దంపతులతో కలిసి అభిమన్యు రెడ్డి దంపతులు హోమం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి దోండ్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్న ఉమ్మడి దోండ్లపల్లి గ్రామాల మాజీ సర్పంచులకు, ముఖ్యంగా చొక్కంపేట గ్రామ యువతకు, మహిళలకు, గ్రామ పెద్దలకు చించోడు అభిమన్యు రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో చొక్కంపేట గ్రామంతో పాటు రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమన్యు యువసేన సభ్యులు, మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓబీసీలకు బిజెపితోనే సామాజిక న్యాయం



**గండీడ్ మేజర్ న్యూస్:** ఓబీసీలకు బిజెపితోనే సామాజిక న్యాయం జరుగుతుంది అని ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప అన్నారు. బుధవారం ఉమ్మడి గండీడ్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనం కార్యక్రమాన్ని మహ్మదాబాద్ మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర నాయకులు ఏవి. రాములు ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్కా సాత్ సబ్క వికాస్ అనే నినాదంతో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని కులాల అభివృద్ధి కోసం చేయూతనందిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని అన్నారు. చేతి వృత్తుల వారికి చేయూతను అందించాలని ఉద్దేశంతో విశ్వకర్మ యోజన పథకంతో 18 చేతివృత్తుల కులాల వారికి పనిలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంకుల ద్వారా లోన్లు ఇచ్చి వారి అభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం పాటుపడుతుంది అని అన్నారు.వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఈ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి అభివృద్ధి కోసం చేయూతనందిస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ప్రతి కార్యకర్త సంఘటితంగా పనిచేసి కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీహరి,మహమ్మదాబాద్, గండీడ్ మండలాల అధ్యక్షులు కృష్ణ,ప్రభు నాయక్,ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,గండీడ్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాలయ్య,మాజీ మండల అధ్యక్షులు మహిపాల్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెంకటయ్య పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు అందుబాటులో జిల్లా పోలీస్ కార్యాలయ రిసెప్షన్ : జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల మేజర్‌న్యూస్:** ప్రజావాణిలో బాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంకు వచ్చిన పిర్యాదుల పైపోలీస్ ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలను తెలుసుకునేందుకు బాధితులు జిల్లా పోలీస్ కార్యాలయ రిసెప్షన్ నం 08546-2 73000కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ రితిరాజ్ (ఐపీఎస్) తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన పిర్యాదుల పై అధికారులు తీసుకున్నా చర్యలను ఎప్పటికప్పుడు బాధితులు తమకు కావాలంటే తెలుసుకునేందుకు రిసెప్షన్ నెంబర్‌ను అందుబాటులోకి తేవడం జరిగిందని, పిర్యాదుదారుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ప్రతిరోజు (ప్రభుత్వ సెలవులలో మినహా )ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ఈ నెంబర్ అందుబాటులో ఉంటుందని, బాధితులు తమ పిర్యాదు పై పోలీస్ ఉన్నతాధికారులు చేపట్టినా చర్యలను ఈ నెంబర్ కు కాల్ చేసి తెలుసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, శ్యాం ప్రసాద్, దత్త కుమార్, రవికుమార్, సునీత, అతీక్ ఫాతిమా, రమాదేవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





**చదువుతోపాటు మేదస్సును పెంచుకోవాలి : జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఎ.రషీద్**

**నారాయణ పేట మేజర్ న్యూస్ :** నారాయణపేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలురలో వైజ్ఞానిక ప్రదర్శన శాస్త్రీయ ప్రదర్శన నిర్వహించగా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.ఎ.రషీద్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించి శు భాకాంక్షలు తెలిపారు పాఠశాల ప్రిన్సిపాల్ ఖవాజా మెహబూబ్ ఖాన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ కాజీం హుస్సేన్, సిబ్బంది మహమ్మద్ అలీం, నారాయణ, ఫైజ్ అహ్మద్, శివ కుమార్, శ్రీదేవి పాల్గొన్నారు.





**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలోనీ గుడ్ షెఫర్డ్ స్కూల్ లో జాతీయ సైన్స్ డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ కు, సైన్సు ఉపాధ్యాయుడు మూర్తికి ఘనంగా శాలువాతో సన్మానించిన గుడ్ షెఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్,నసీర్, సరిత, జబీన్, ప్రశాంగి పాల్గోన్నారు.









**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నోస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిహెచ్ ఎం గణేష్, ఏజీఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. చైర్మన్ మల్లెపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు చిన్నతనం నుండే సైన్స్ ఫెయిర్ పట్ల ఆసక్తి పెంపొందించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మధుగౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ జవహర్ బాబు, ఇంచార్జి ప్రతిమ, డీన్ గోపీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.













**ధన్వాడ మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ డే సందర్భంగా శ్రీ సాయి సరస్వతి ఉన్నత పాఠశాల యందు విద్యార్థులు సైన్స్ సంబంధించిన ప్రయోగాలను తయారు చేసి వాటి ఉపయోగాలు గురించి వివరిస్తూ శాస్త్ర విజ్ఞానాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్నిఅలవర్చుకోవాలని చెప్పేసి విద్యార్థులకు చిన్నప్పటినుండే సైన్స్ పైమంచి అవగాహన ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఏఎస్ఐ వెంకటేశ్వర ప్రారంభించి విద్యార్థులకు భవిష్యత్తులో మంచి సైంటిస్టులు కావాలని ఉద్బోధించారు ఈ కార్యక్రమానికి సంత ధన్వాడ యుపిఎస్ ధన్వాడ కుర్రవాడ. విద్యార్థులు తిలకించి విద్యార్థులను ప్రేరణ కలిగించారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బుధవారం నాడు సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక అనుష కాన్వెంట్ పాఠశాలలో అదేవిధంగా గురకొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసినటువంటి వారి యొక్క శక్తి సామర్థ్యాలను పాఠశాల ఉపాధ్యాయులు గుర్తించి విద్యార్థులకు సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్ క్విజ్ నిర్వహించడం జరిగింది వారికి బహుమతులు అందించడం జరిగింది అని సైన్స్ దినోత్సవాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రాణి. మన్నెమ్మలు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మేము విద్యార్థులకు సైంటిఫిక్ టెంపర్‌ను డెవలప్ చేసేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు చంద్రకళ భాస్కర్ హెచ్ఎం రాధికా. రాణిలు కలిసి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది వరు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నర్వ మేజర్‌న్యూస్:** విద్యార్థులు చిన్నప్పటి నుండే సైన్సుపైన ఆసక్తి కలిగి ఉండి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి అని నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్ అన్నారు. బుధవారము జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందనన్నారు. క్విజ్ పోటీలలో అత్యధికంగా మార్కులు సాధించి అబ్దుల్ కలాం టీమ్ విజేతగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, కె.రాజేష్, కురుమూర్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**పెబ్బేరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో విద్యార్థులు స్వయంగా చిత్రాలను గీశారు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన విషయాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు విద్యార్థులు వారు తయారు చేసిన చిత్రాలపై అవగాహన కల్పించారు సాంకేతిక రంగాలలో ప్రావీణ్యం పొందే విధంగా వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బుచ్చారెడ్డి బున్యాది పురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఉపాధ్యాయులు వెనా ఆచారి భాస్కర్ రాంప్రసాద్ గోవర్ధన్ రెడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశలోనే తమ భవిష్యత్‌ను సాంకేతిక విజ్ఞానంతో పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు డీ.శేఖర్, ఉపాధ్యాయులు నల్లే శివరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**అయిజ మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అయిజ పట్టణ పరిధిలోని బ్రైట్ స్టార్ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు దివ్య,ఎస్తేర్ లు మాట్లాడుతూ 1928లో సర్ సివి రామన్ ఎఫెక్ట్‌ని కనుగొన్న జ్ఞాపకార్థం భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తనూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి మాట్లాడుతూ భారత శాస్త్రవేత్త చంద్ర శేఖర్ వెంకటరమణ ఒక వినూత్న విజ్ఞాన శాస్త్ర ప్రయోగాన్ని ఫలితాన్ని రామన్నతుంటిగా ప్రపంచానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఆలోచనలు అద్భుతంగా ఉన్నాయని, మరెన్నో వైజ్ఞానిక ప్రయోగాలు చేపట్టాలని ఎంఈఓ బాసు నాయక్, సిఐ నాగార్జున, ఎల్ఐసి జోనల్ మేనేజర్ హరిలాల్ సూచించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రేణుధర్ తో కలిసి ఎంఈవో బాసు నాయక్ ప్రారంభించారు. విద్యార్థులు బోధన అభ్యాసన పరికరాల ద్వారా తరగతి గదుల్లో చేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుధర్, టాస్కిన్ షా, యాదగిరి, తులసి, మమత, జరీనా, అంజన్ రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ భవిష్యత్తును సాంకేతిక విజ్ఞానంతో పెంపొందించుకోవాలని జిహెచ్ఎం మురళీకృష్ణ అన్నారు బుధవారం మండల పరిధిలోని లాల్ కోట గ్రామం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్స హముతో ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమాన్ని జిహెచ్ఎం మురళీకృష్ణ ప్రారంభించారు పరికరాలను తయారు చేసిన విద్యార్థులను సైన్సు ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి. శంకరయ్య శరవంద లను జిహెచ్ఎం మురళీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి లక్ష్మీకాంత్. విజయ్ కుమార్. చెన్నప్ప. లక్ష్మీ స్వరూప. జ్యోతి. శ్రీనివాస్. సి ఆర్ పి విజయసింహ. నరేందర్ వెంకటయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

**సైన్స్ ఫెర్ లాంటి కార్యమాలు చిన్నారుల సృజన శక్తికి పదును పెడుతుంది**

**జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య**

**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమంలో గద్వాల జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ సరిత పాల్గొన్నారు. సరిత ని స్కూల్ సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వాలన చేయించారు. చిన్నారుల ఏర్పాటు చేసిన కళాకండాలు, సైన్స్ ఆవిష్కరణలు, నాటికలు, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సరిత మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమాన్ని ఆహ్వానించిన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములని చిన్నారులతో కలిసిపోవడం చాలా ఆనందంగా, అద్భుతంగా ఉందని చిన్నారుల ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయని చిన్నారులు తమ ఆవిష్కరణల గురించి చక్కగా వివరించారని తెలిపారు. ప్రతి విద్యార్థి తన అభిరుచులకు తగ్గట్టుగా వయసుకు మించిన ఆలోచన శక్తితో ఎంతో అద్భుతంగా సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం భాగుందని సైన్స్ ఫెర్ లాంటి కార్యమాలు చిన్నారుల సృజన శక్తికి పదును పెడుతుందని ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులను భవిష్యత్తులో తమ లక్ష్యలను నిర్ధారించుకునేందుకు చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యదర్శులు ప్రజలకు వారధిగా పనిచేయాలి



**జడ్చర్ల, మేజర్‌న్యూస్:** సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా ప్రత్యేకంగా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు వారధిగా పని చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ, జడ్చర్ల మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్ర రావు సూచించారు. బుధవారం సాయంతరం జడ్చర్ల ఎంపిడిఓ కార్యాలయ సమావేశపు హాల్లో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వచ్చే నెల 31 లోగా ఇంటి పన్నులు 100% వసూలుచేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణలోపం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ రవిచంద్ర ఎంపీడీవో బాల్రెడ్డి, ఎంపిఓ జగదీష్, పంచాయితీరాజ్ ఏఇ జవహర్బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు ముజమిల్, మోగులాల్ పాల్గొన్నారు.

## సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి సహకారంతో పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**నవాబ్ పేట మేజర్‌న్యూస్ :** సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి సహకా రంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థు లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి నర్సింహులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి రేపటి భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వచ్చే పరీక్షలకలో పదికి పది గ్రేడ్ పాయింట్లు పొందిన విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వంశీ చంద్ రెడ్డి ప్రకటించారు అని అన్నారు.ఈ అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం నాగ్య నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య నారాయణ సల్లు భాయ్ బంక ఆంజనేయులు శివ కుమార్ సాజిద్ ఆనంద్ నీలకంఠ నర్సింహులు శ్రీనివాస్ బంక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులకు, అభిమానులకు ప్రత్యేక ఆహ్వానం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఏ.ఐ.సీ.సీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఈ నెల 29న (గురువారం)ఉదయం 7గంటలకు హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా భాద్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లీ గ్రామ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి చిన్నారెడ్డి ప్రజలకోసం ఎన్నో మంచి పనులు చేశారని గొప్ప నాయకుడుకి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవిని ఇవ్వడం చాలా సంతోష కరమైన విషయమని ఆయన అన్నారు. అన్ని మండలాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. డీఈవోగా లోకేష్ ఎంఈఓ గా ప్రదీప్ ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మణ్ ఛాత్రో ఉపాధ్యాయులుగా గాయత్రీ నందిని దివ్యశ్రీ శివప్రసాద్ శివ వరుణ్ సాత్విక మధుప్రియ అనే విద్యార్థులు బాధ్యతలను చక్కగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ శంకర్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దసురు నాయక్ ఉపాధ్యాయులు రాజేందర్ శ్రీధర్ లక్ష్మి బాయి మమత మాజీ ఎస్ఎంసి చైర్మన్ రఘుపతి రెడ్డి పంచాయతీ కార్యదర్శి రామస్వామి కారోబారు వెంకటయ్య విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞ కరంట్ ఎఫైర్స్ మాసపత్రిక ఆవిష్కరణ



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** యం.వి .యస్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు రాఘవేంద్ర రెడ్డి గ్రూప్ – 1,గ్రూప్ – 2 , డి.యస్సీపోటి పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి, ఉపయుక్తంగా ఉండటం కోసం యం.వి.యస్. పబ్లికేషన్ పేరు మీద " ప్రజ్ఞ కరెంట్ అఫైర్స్ " అనే పేరుతో రాశారు. మాస పత్రిక జనవరి 2024 నుండి ప్రతి నెల విడుదల చేయనున్నారని, ఇది ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి పేర్కొన్నారు. మాస పత్రికను కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్.జీ.యాదగిరి సార్ చేతులమీదుగా బుధవారం అవిశ్కరించారు. మాస పత్రికను ఆన్లైన్‌లో ఉంచి ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉంచి, విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేయాలని చెపుతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.యాదగిరి, రాఘవేంద్ర రెడ్డి,సత్యభాష్కర్ రెడ్డి, రాములు, ఈశ్వరయ్య, నర్సింహులు, తిరుపతయ్య, పాల్గొన్నారు.

## సిసి రోడ్డు ప్రారంభం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** రామాపురం గ్రామంలో ఏఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో అభివృద్ధి పనుల్లో భాగంగా 25 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు .ఎస్సీబీసీ హాస్టల్ నుండి ఎస్సీ బీసీ కాలనీలో పనులను ప్రారంభం చేసిన గ్రామ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జగన్ గౌడ్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు రామకృష్ణారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ వలి, నజీర్, సుల్తాన్, రాముడు, బజారి పాల్గొన్నారు.

## దేశాన్ని సంక్షోభం లోకి నెడుతున్న మోడీ

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలనర్సింహా




**పాలమూరు మేజర్ న్యూస్ :** పదేళ్ల నరేంద్ర మోడీ పాలన దేశంలోని సకల రంగాలను ఉద్దేశపూర్వకంగానే సంక్షోభంలోకి నెట్టారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ తీవ్రంగా ఆరోపించారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రం లోని బీ జే పీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ లను కారు చౌకగా కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని విమర్శించారు. ఆర్థిక నేరగాళ్లకు బిజెపి ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని దుయ్యబట్టారు. వ్యవసాయ రంగం దివాలా చేసిందని నిరుద్యోగ సమస్య జడలు విప్పి నాట్యం చేస్తున్నదని తెలిపారు. భారత రాజ్యాంగ చట్టాలకు తుట్లు పొడిచి మను సిద్ధాంతానికి ఆజ్యం పోస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేవుడి పేరుతో రాజకీయం చేస్తూ ఓట్లు దండుకునే కుట్రలకు మోడీ ప్రభుత్వం తెరసిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలకు పాతర వేస్తూ ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతూ నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని మట్టుపెట్టాలని పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని బలపరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు పి.సురేష్,డి.రాము,జిల్లా కౌన్సిల్ సభ్యులు కోట కదిరి నరసింహ,అమర జ్యోతి, శ్రీను, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ని ప్రశ్నించారు. స్పందించిన అధికారి జిల్లావ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 6940 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 6627 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని, 313 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి కలెక్టర్ వెంట ఉన్నారు.

## పెద్దమందడి ఎంపీపీగా తమ్మళి రఘుప్రసాద్

### - ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపన ఎంపీపీ రఘు ప్రసాద్



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి ఎంపీపీగా మోజర్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ తమ్మళి రఘు ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో పెద్దమందడి ఎంపీపీగా ఎన్నికైన తూడి మేఘారెడ్డి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వనపర్తి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో వైస్ ఎంపీపీగా ఉన్న తమ్మళి రఘు ప్రసాద్‌ను ఇంచార్జీ ఎంపీపీగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు వెలువడడంతో అధికారులు గత వారం రోజుల క్రితమే ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు. బుధవారం వనపర్తి ఆర్డీవో జడ్పీ సీఈవో లు పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. 11 మంది ఎంపీటీసీలకు గాను మేఘారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కాగా పది మంది ఎంపీటీసీలు ఉండగా బుధవారం 7 మంది ఎంపీటీసీలు హాజరై ఎంపీపీగా రఘు ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నిక పత్రాన్ని ఆర్డీవో ఎంపీపీ రఘు ప్రసాద్‌కు అందజేశారు . ఎంపీపీ రఘు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు తాజా, మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి, అమ్మపల్లి మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, గట్లఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్, కాంగ్రెస్ నాయకులు కొత్తకాపు రామకృష్ణారెడ్డి, వెంకట్రాంరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి , రాములు యాదవ్, మాజీ ఎంపీటీసీలు బుచ్చన్న, టైలర్ రవి, శివ యాదవ్,గట్లఖానపూర్ మహేష్ ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బుధవారం తెల్లవారుజామున 4గంటలకు పట్టుకున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు. మురహరిదొడ్డి గ్రామం కృష్ణ నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండగా పోలిస్ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.అనంతరం వాహనాలను స్టేషన్ కు తరలించి డ్రైవర్ బసవరాజ్, అనీఫ్,అనిల్,గోలకర్ణ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కావున ఇసుక అవసరం ఉన్నవాళ్ళు మన ఇసుక మన వాహనం ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకొని ఇసుకను పొందవచ్చన్ని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ఎంవిఎస్‌లో ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపై సెమినార్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఒకరోజు రాష్ట్ర స్థాయి విద్యార్థుల సెమినార్ కార్యక్రమాన్ని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి యాదగిరి హాజరయ్యారు. ఇంటిగ్రేటెడ్ సెమినార్ను ప్రథమముగా ఎంవీఎస్ కళాశాలలో మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో నిర్వహించడం సంతోశకరమన్నారు. ప్రొఫెసర్ యాదగిరి జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ, అర్థశాస్త్రం ఒక గొప్ప సబ్జెక్టని అన్నారు. సెమినార్ కు రాష్ట్ర నలుమూలల నుండి సుమారుగా 100 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు. సదస్సుకు 10 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సూపర్వైజర్లు, విద్యార్థులు హాజరయ్యారు. సదస్సుకు 21 ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు .ఎంవీఎస్ కళాశాల విద్యార్థులు ప్రసంగించారు. చంద్రకాథ్ విద్యార్థి మాట్లాడుతూ, వస్తూ మార్పిడి పద్ధతి నుండి ఇప్పటివరకు ఆర్థిక వ్యవస్థలో ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన మార్పులను వివరించారు .రంశ బేగం మాట్లాడుతూ, ప్రపంచీకరణలో భాగంగా భారత్ ఎదుర్కొంటున్న సమస్యలు లను వివరించారు. స్పందన విద్యార్థిని మాట్లాడుతూ, భారతదేశంలో వివిధ రంగాల అభివృద్ధి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు ఇతర కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు సూపర్వైజర్స్ గా హాజరయ్యారు. కార్యక్రమమును కేఈఏ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సౌజన్యంతో నిర్వహించారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పుట్టపల్లి వాగు నుండి అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్లను స్థానిక దేవరకద్ర పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కి తరలించి. ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## సీసీ రోడ్ల ను నాణ్యతగా నిర్మించాలి

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** నాణ్యవంతంగా సీసీ రోడ్లను నిర్మించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు అధికారులకు సూచించారు. మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కృషితో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.14. 50 లక్షలు మంజూరయ్యాయి. బుధవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఎంట్ల రవి, వెంకటయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, ఉప్పరి చంద్రయ్య, హరిజన్ చంద్రయ్య, ముష్టి శంకర్, చిన్న మల్లేష్, ఉన్నారు.

## దర్జీ సేవలు అమోఘం...

### - టిపిసిసి మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా షిరిడి సాయి కాంప్లెక్స్ లో ప్రేమ్ టైలర్ షాప్ లో టైలర్ మన్యం ఆధ్వర్యంలో టైలర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, టిపిసిసి మాజీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. హెలియాస్ హెూవే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూర్వకాలంలో పద్మశాలీలు మాత్రమే వస్త్రాలు కుట్టేవారని, ప్రస్తుతం అన్నివర్గాల వారు టైలరింగ్‌లో ప్రావీణ్యం సంపాదించుకున్నారని తెలిపారు. టైలరింగ్ వృత్తిపైనే ఆధారపడి పిల్లలను ఉన్నత చదువులు చదివించడంతోపాటు పెండ్లిళ్లు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు.

## బిక్షాటన చేస్తున్న శివ స్వాములు



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీలోని పైపాడులో శివమానాధరణ స్వీకరించిన శివ స్వాములు శివదీక్ష నియమాలను పాటిస్తూ ప్రతి ఇంటిలో బియ్యం ఇతర పదార్థాలు బిక్షంగా స్వీకరించి వాటిని శివ వీరాంజనేయ స్వామి దేవాలయంలోనే గ్రామంలోని భక్తులకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని శివ స్వాములు తెలిపారు.ఆ మహాదేవుడు ఆ పరమశివుడు కృపకు ప్రాప్తులు కావాలని 41రోజులు కఠోర దీక్ష స్వాములు చేపట్టారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

### - రైల్వే పాస్‌లను పున:రుద్ధరించాలి - టిడబ్ల్యుజెఎఫ్ ఫౌండర్ యాదగిరి





**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** జర్నలి స్టుల సమస్యలపై రాబోయే రోజుల్లో పోరాటా లు చేయక తప్పదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఫౌండర్ మంగళగిరి యాదగిరి తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులకు గతంలో ఇస్తున్న రైల్వే పాస్‌లను పున:రుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ సమావేశం మ్యాక్స్ కాంప్లెక్స్‌లో జరిగింది. వర్కింగ్ అధ్యక్షుడు గండిటి నర్సింహులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, రాష్ట్రకమిటి సభ్యులు మొహమ్మద్ రఫీ, జాతీయ కమిటి సభ్యులు ఉమా మహేశ్వర్ రావు, మోయజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యదగిరి మాట్లాడుతూ రైల్వే పాసులను పున:రుద్ధరించి జరల్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు డబుల్‌బెడ్‌రూంలు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని కోరారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న పెన్షన్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు. పలువురు ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చేనెలలో కలకత్తా నగరంలో జరిగే జాతీయ మహాసభలకు వెళ్ళే అభ్యర్థుల జాబితా తయారుచేసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, పులిజాల రవికాంత్, రాంమోహన్, గోపాల్, దాసు, ఖాజా మైనోద్దిన్, దిలీప్ కుమార్, చెన్నయ్య, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగఅందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన నష్టపరిహారం కొంత ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ సిబ్బంది వేరే పనులు, ఎన్నికల విధులలో ఉండటం వల్ల జ్యాప్యం జరిగిందని, ఇకపై రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లింపు విషయంలో సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా 26 ఎస్సీ ఎస్టీ కేసులలో 13 కేసులకు సంబంధించిన వారి బ్యాంకు అకౌంట్ వివరాలు లేకపోవడంతో నష్టపరిహారం అందలేదని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు ఎక్కువగా మద్దూర్, కోస్గి మండలాల్లో ఎక్కువగా ఉంటున్నాయని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు గతంలో ఆ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేవని, ఆ సమస్యను గుర్తించి పాఠశాలల్లోనే రెవెన్యూ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అక్కడే కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని, ఇప్పటిదాకా జిల్లాలో దాదాపు 2500 మంది విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత మళ్లీ ఒకసారి జిల్లాలోని 8 నుంచి 10 వ తరగతి చదివే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఆయా పాఠశాలల్లోనే కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ సంక్షేమ అధికారి కన్యాకుమారి, రెవిన్యూ, విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అక్కడే కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలనే ఆలోచన మన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దే అని సంక్షేమ అధికారి కన్యాకుమారి సమావేశంలో తెలిపి కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. విదేశ%శీ%లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్ళే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.20 లక్షల ఉపకార వేతనం ఇవ్వడం జరుగుతుందని, ఒక విద్యార్థికి రూ.20 లక్షల ఉపకార వేతనం మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు విదేశాలకు వెళ్లే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఇచ్చే రూ. 20 లక్షల ఉపకార వేతనం గురించి అవగాహన కల్పించాలని, అవసరమైతే ప్రతి. పంచాయతీలో ఈ ఉపకార వేతన పథకం కర పత్రాలతో విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇకపై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను శని వారం రోజు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు కొంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అంతకు ముందు సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్. మాట్లాడుతూఎస్సీ ఎస్టీ కేసులో బాధితులకు నష్టపరిహారంతోపాటు భద్రత కల్పించాలన్నారు. 2022, 2023, 2024 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను వెల్లడించారు. 40 ఎస్సీ ఎస్టీ కేసులలో 13 కేసులు పాల్స్ అవ్వడంతో వాటిని డిస్ మిస్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులలో నష్టపరిహారం మూడు దశల్లో అందుతుందని, ఆ మూడు దశల గురించి ఎస్పీ తెలిపారు. చార్జిషీట్ వేసిన 26 కేసులకు సంబంధించిన నష్టపరిహారం పెండింగ్ లో ఉందని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కేసులపై అవగాహన కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు డిఎస్పీ నల్లపు లింగయ్య, డిసి ఆర్బీ డిఎస్పీ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హరినాథ్ రెడ్డి, డి టి ఓ యాదగిరి, డీఈవో అబ్దుల్ ఘని, డిఆర్డిఏ రాజేశ్వరి, ఆరోగ్యశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ విద్య నభ్యసించే విద్యార్థినీ,విద్యార్థులు మానసిక ఒత్తిడులకి లోనుకాకుండా వారిని మానసికంగా స్థిరంగా, దృఢంగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. బుధవారం సమికృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ హాస్టళ్ల విద్యార్థినీ, విద్యార్థులలో ఆత్మహత్య ప్రయత్నాలను నివారించుట, మానసికంగా కృంగిపోకుడా మానసిక స్థైర్యాన్ని ప్రోత్సహించడానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారులకు ఒక రోజు శిక్షణా,అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్లో ఉంటున్న పిల్లలు మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుంది కనుక వాటిని నివారించడానికి పాటు పడాలని ఉద్బోధించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు వత్తిడి లేకుండా వారిని ప్రోత్సహించి చదివించాలన్నారు. పిల్లలు విద్యలో రాణించగలరా లేదా వారికి చదువులలో కాకుండా ఇతర రంగాలలో ఆసక్తి ఉందో గుర్తించాలి. పిల్లలకు విద్య తో పాటు ఆటలు ఆడేలా యోగ, మోటివేషన్, తరగతుల ద్వారా వారిని ప్రోత్సాహించాలన్నారు. పిల్లలు ఏదైన మానసికంగా ఇంటి పరంగా సమస్యలతో బాధపడుతుంటే వారిని వ్యక్తిగతంగా పిలిచి మాట్లాడాలి వారికి స్వేచ్ఛ ను కల్పిస్తూ వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. పిల్లలను అందరిలో పొగడాలి తప్పు చేస్తే లోపల తిట్టాలి, వారిని మానసికంగా ప్రోత్సహించేలా చేయాలని తెలియజేశారు. హాస్టళ్లకు తల్లిదండ్రులు కాకుండా ఇతర వ్యక్తులు ఎవరైనా వస్తే వారిపై నిఘా పెట్టాలన్నారు. అన్ని హాస్టల్లో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, సీసీ కెమెరాస్, లేనట్టాయితే సదుపాయాల కోసం పై అధికారులకు తెలియజేస్తే మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మనస్తత్వవేత్త డాక్టర్ పి. లక్ష్మణ్ మాట్లాడుతూ శారీరక రోగానికి మనం ఎంత ప్రాధాన్యత ఇస్తామో మానసిక రోగానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి,అని మనస్తత్వవేత్త డాక్టర్ పి. లక్ష్మణ్ సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులకి అవగాహనా కల్పిస్తూ.. ఆత్మహత్యలకు ప్రేరేపించే గల కారణాలు, మానసిక ఆరోగ్యం, మానసిక స్థితి సరిగ్గలేని వారిపై, స్ట్రగ్గలింగ్ జోన్, క్వాలిటీ అఫ్ లైఫ్, మానసిక వ్యాకులత, అనే అంశాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో మహబూబ్ నగర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డి. డి.పాండు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారులు యు. రామ్ లాల్(నాగర్ కర్నూల్), సరోజ(గద్వాల), ఏ.నుషిత(వనపర్తి) ఉమ్మడి జిల్లాల సహాయ సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారులు,వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757